క్లుప్తంగా

రణదివె చిత్రపటానికి నివాళి


రణదివె చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీఐటీయూ నాయకులు

హుజూర్‌నగర్ : సీఐటీయూ వ్యవస్థాపక అధ్యక్షుడు రణదివె వర్ధంతిని ఆదివారం హుజూర్‌నగర్‌లో ఆ సంఘం నాయకులు నిర్వహించారు. ఈసందర్భంగా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ కార్యాలయంలో రణదివె చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు సోమయ్య, శీలం శ్రీను, రాజు, రామకృష్ణ, నాగుల్ మీరా, అశోక్, నాగమ్మ, తిరుపయ్య, మల్లయ్య, నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు సైదులు తదితరులు పాల్గొన్నారు.

జేఏసీ సదస్సును విజయవంతం చేయాలి

హుజూర్‌నగర్ : కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఈనెల 8న జరిగే సదస్సును విజయవంతం చేయాలని టీఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి ఉద్యోగ కార్మికులను కోరారు. ఆదివారం హుజూర్‌నగర్‌లో టీఎన్‌టీయూసీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నాయకులు వంశీ, రాములు, వెంకన్న, రామయ్య, కోటమ్మ తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలి


రక్తదానం చేస్తున్న యువకులు

గరిడేపల్లి: యువత రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని వీఎస్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చనగాని పురుషోత్తంగౌడ్ బ్రదర్స్, అడ్వకేట్ మహేష్‌గౌడ్ అన్నారు. ఆదివారం గరిడేపల్లి మండలంలోని కీతవారిగూడెం గ్రామంలో చనగాని వెంకటనరసయ్య ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు కొండ సైదులుగౌడ్ ప్రారంభించి మాట్లాడారు. ఈ శిబిరంలో 60మంది యువకులు రక్తదానం చేయడంతో ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు గుండు రమేష్‌గౌడ్, అమరగాని మణిదీప్‌గౌడ్, ప్రవీణ్, వేణుగౌడ్, యశ్వంత్, మహేష్, రమేష్, అనిల్, విజయ్, శ్రీను పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

మఠంపల్లి: మండలంలోని రఘునాథపాలెంలో స్థానిక శ్రీసాయి మణికంఠ ఆగ్రో ట్రేడర్స్ ఆధ్వర్యంలో ఆదివారం చలివేంద్రం ప్రారంభించారు. కార్యక్రమంలో తోట కోటేశ్వరరావు, పెద్దారపు పున్నయ్య, మలికంటి వెంకటేష్, రవి, గురువులు, హుస్సేన్, పకీరా, నాగులు, గోపిరెడ్డి, జయంత్, లక్ష్మయ్య, సైదయ్య, అచ్చయ్య, సామేలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కాన్వొకేషన్ డే



నృత్యం చేస్తున్న విద్యార్థులు

కోదాడ: పట్టణంలోని జయ పాఠశాలలో శనివారం రాత్రి కాన్వొకేషన్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పాఠశాల నిర్వాహకులు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కరస్పాండెంట్ జయ వేణుగోపాల్, హెచ్‌ఎం. చిలువేరు వేణు, డైరెక్టర్లు జెల్లా పద్మ, బింగి జ్యోతి, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఫ్రెండ్లీ పోలీసింగ్ నిర్వహించాలి


మాట్లాడుతున్న డీఎస్పీ పార్థసారథి

పెన్‌పహాడ్ : పోలీసులు ప్రజలతో మమేకమై ఫ్రెండ్లీ పోలీసింగ్ నిర్వహించాలని డీఎస్పీ పార్థసారథి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను ఆయన అకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ప్రస్తుతం ఎండ కాలం కావడంతో దొంగల బెడద ఎక్కువ ఉంటుందని, సిబ్బంది ఎప్పటికప్పుడు గస్తీ నిర్వహించాలని సూచించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉన్న కేసులను వెంటనే పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో సూర్యాపేటరూరల్ సీఐ రాజశేఖర్, ఎస్‌ఐ గోపికృష్ణ, ఏఎస్‌ఐ రాములు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా రాములోరి కల్యాణం


నేరేడుచర్ల: పెంచికల్‌దిన్న కోదండ రామాలయంలో డ్రైఫ్రూట్స్ అలంకరణలో సీతారాములు


కోదాడరూరల్ : తమ్మరలో సీతారాముల కల్యాణ వేడుక నిర్వహిస్తున్న అర్చకులు


కోదాడ: దేవాలయం నుంచి ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా మండపానికి తీసుకువస్తున్న భక్తులు


హుజూర్‌నగర్‌రూరల్: శ్రీ సీతారాముల కల్యాణంలో పాల్గొన్న భక్తులు


చిలుకూరు రామాలయంలో స్వామి వారి కల్యాణానికి హాజరైన భక్తులు


తమ్మరలో పూజలు నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే మల్లయ్య


కోదాడరూరల్ : రెడ్లకుంట శ్రీరామ నవమి వేడుకల్లో పూజారులు, భక్తులు


మునగాల: రామాలయంలో స్వామివారి కల్యాణం జరిపిస్తున్న అర్చకులు


కోదాడలో కల్యాణ మండపం వద్ద రాములవారి కల్యాణం జరిపిస్తున్న అర్చకులు


నడిగూడెం: శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న భక్తులు


మేళ్లచెరువులో రాములోరి కల్యాణ వేడుక నిర్వహిస్తున్న అర్చకులు


కోదాడ: కోదాడలోని పురాతన సీతారామమందిరంలో శ్రీరాముడి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు


అనంతగిరి: లక్కారంలో అన్నదానం ప్రారంభిస్తున్న కోదాడ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి


హుజూర్‌నగర్‌రూరల్: అన్నదానం నిర్వహిస్తున్న నాయకులు


హుజూర్‌నగర్: శ్రీ వేణుగోపాల సీతారామచంద్ర స్వామి ఆలయంలో సీతారాముల కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు


హుజూర్‌నగర్: చింతలపాలెంలో అన్నదానం ప్రారంభిస్తున్న కోదాడ రూరల్ సీఐ రజిత


నేరేడుచర్లలోని సీతారాముల కల్యాణ మహోత్సవంలో మంగళ సూత్రం చూపుతున్న అర్చకులు


గరిడేపల్లిలోని కోదండ రామస్వామి దేవాలయంలో నిర్వహించిన సీతారాముల కల్యాణానికి హాజరైన భక్తులు


హుజూర్‌నగర్: గణేష్ నగర్‌లో సీతారాముల కల్యాణంలో పాల్గొన్న మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ సంపత్‌రెడ్డి దంపతులు


చిలుకూరు రామాలయంలో శ్రీరామ నవమి సందర్భంగా పూజా కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

అవినీతి రహిత పాలనే మోదీ లక్ష్యం


నేరేడుచర్లలో బీజేపీ జెండా ఆవిష్కరణలో పాల్గొన్న జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలతారెడ్డి


అనంతగిరి: బీజేపీ జెండా ఆవిష్కరిస్తున్న వంగవీటి శ్రీనివాసరావు

నేరేడుచర్ల: అవినీతి రహిత పాలనే ప్రధాని మోదీ లక్ష్యమని బీజేపీ జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలతారెడ్డి అన్నారు. ఆదివారం నేరేడుచర్లలో బీజేపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. భవిష్యత్‌లో తెలంగాణాలో జరిగే ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు కొణతం నాగిరెడ్డి, వెంకటేశ్వర్లు, సంకలమద్ది సత్యనారాయణరెడ్డి, పార్ధనబోయిన విజయ్‌కుమార్, బాల వెంకటేశ్వర్లు, రమేష్, అశోక్, వెంకటేశ్వర్లు, శేషగిరిరావు, శ్రీను, మధు, సోమయ్య, నరేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నాగయ్య, శంకర్‌రెడ్డి, రాజేష్‌రెడ్డి, నాగయ్య, సైదులు, రాజు తదితరులున్నారు.

బీజేపీతోనే అన్ని రంగాల్లో అభివృద్ధి

కోదాడరూరల్: పట్టణ పరిధిలోని తమ్మర, ఖమ్మం క్రాస్‌రోడ్, బస్టాండ్ సెంటర్, సాయిబాబా థియేటర్, బంజర కాలనీల్లో ఆదివారం బీజేపీ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. సందర్భంగా ఆ పార్టీ నాయకులు బీజేపీ జెండా ఆవిష్కరించి మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంతోనే దేశం అన్నిరంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు గోదేశి లక్ష్మణ్, కోమటి వెంకటరామయ్య, కనగాల వెంకటరమణ, చిట్టిబాబు, యాదా రమేష్, హనుమంతరావు, యశ్వంత్, నూనె సులోచన, బొలిశెట్టి కృష్ణయ్య, వంగాల పిచ్చయ్య, కిరణ్ ఉన్నారు.

దేశ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యం

హుజూర్‌నగర్ (చింతలపాలెం): దేశం వేగంగా అభివృద్ధి చెందాలంటే బీజేపీతోనే సాధ్యమని ఆపార్టీ జిల్లా మాజీ అధ్యక్షుడు, రాష్ట్ర నాయకుడు బొబ్బ భాగ్యరెడ్డి అన్నారు. ఆదివారం చింతలపాలెం మండలం దొండపాడులో బీజేపీ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన బీజేపీ జెండా ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు పత్తిపాటి విజయ్, నాయకులు యర్రారెడ్డి, వెంకటేశ్వర రావు, రంగారెడ్డి, మస్తాన్ రెడ్డి, రమేష్, గోపి, శ్రీను, ప్రదీప్, మధు, సాయి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా హుజూర్‌నగర్‌లోని 15వ వార్డులో ఆదివారం బీజేపీ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు కొండ హరీష్, నరసింహారావు, గోపి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఆవిర్భావ వేడుకలు

మునగాల: మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయం వద్ద ఆదివారం ఆ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు భద్రంరాజు కృష్ణప్రసాద్ పార్టీ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ప్రధాని మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. బూత్ స్థాయి అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషిచేయాలి

అనంతగిరి: మండల పరిధిలోని వాయిలసింగారం గ్రామంలో ఆదివారం బీజేపీ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల మానిటరింగ్ చైర్మన్ వంగవీటి శ్రీనివాసరావు బీజేపీ జెండా ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ.. ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ కనగాల నారాయణ, పగడి రామారావు, మండల అధ్యక్షుడు చింతకుంట్ల సతీష్, మల్లెబోయిన వెంకటేష్, శీలం సైదులు, పగిడి ఉపేందర్, వెంకటేశ్వర్లు, వంశీ, వీరన్న, లింగస్వామి, తొకల మల్సూర్, రఘునాథం, వెంకటి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు పంపిణీ

నడిగూడెం: మండల పరిధిలోని సిరిపురం కాల్వలో పేద కుటుంబానికి చెందిన అల్లం భిక్షం కుటుంబానికి ఆదివారం అదే గ్రామానికి చెందిన వట్టికూటి రమేష్ రేణుక దంపతులు 50 కిలోల బియ్యంతో పాటు, రెండు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులు, దుస్తులు పంపిణీ చేశారు.

వాజ్‌పేయి సేవలు మరువలేనివి

అనంతగిరి: అటల్ బిహారీ వాజ్‌పేయి బీజేపీకి చేసిన సేవలు మరువలేనివని ఆ పార్టీ జిల్లా అధ్యక్షురాలు శ్రీలతా రెడ్డి అన్నారు. ఆదివారం అనంతగిరి మండల పరిధిలోని వాయిలసింగారంలో నిర్వహించిన వాజ్‌పేయి శతజయంతి ఉత్సవాల కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అయోధ్య ఉద్యమంలో పాల్గొని మీర్జాపూర్‌లో 30 రోజుల జైలు జీవితం గడిపిన దాములూరి సత్యనారాయణ దంపతులను సన్మానించారు. కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల మానిటరింగ్ చైర్మన్ వంగవీటి శ్రీనివాసరావు, పగిడి రామారావు, మండల అధ్యక్షుడు చింతకుంట్ల సతీష్, అసెంబ్లీ కన్వీనర్ కనగాల నారాయణ, వెంకటేశ్‌బాబు, జనార్దన్, యాకోబు, తోకల మల్సూర్, పాపయ్య, లింగయ్య, బండారు శోభ పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

హుజూర్‌నగర్‌రూరల్: అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను ఆదివారం పోలీసులు పట్టుకున్నారు. ఎస్‌ఐ ముత్తయ్య తెలిపిన వివరాల ప్రకారం.. హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన బొడ్డు వెంకటేశ్వర్లు హుజూర్‌నగర్ మండలంలోని శ్రీనివాసపురం గ్రామ శివారులో వేములూరు వాగు నుంచి హుజూర్‌నగర్ పట్టణానికి ట్రాక్టర్ ద్వారా ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తుండగా పోలీస్ సిబ్బంది పట్టుకున్నారు. ట్రాక్టర్ డ్రైవర్ వెంకటేశ్వర్లుపై కేసు నమోదు చేశారు.

గరిడేపల్లి: మండలంలోని అబ్బిరెడ్డిగూడెం గ్రామంలో తాళ్లవాగు వద్ద ఆదివారం అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఏఎస్‌ఐ రాములు తెలిపారు. అబ్బిరెడ్డిగూడెం సమీపంలో ఉన్న తాళ్లవాగు నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్నట్లు సమాచారం అందడంతో పోలీసులు అక్కడకు వెళ్లారు. దీంతో డ్రైవర్ ట్రాక్టర్‌ను అక్కడ వదిలేసి పరారయ్యాడు. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్‌ఐ తెలిపారు.

శ్రీఅభయాంజనేయ స్వామికి వెండి కడియం బహూకరణ

మఠంపల్లి: మండలంలోని మంచ్యాతండాలో గల శ్రీఅభయాంజనేయస్వామి దేవాలయంలో శ్రీస్వామివారికి స్థానిక ఓయూ జేఏసీ నాయకుడు సపావట్ సుమన్‌నాయక్ ఆదివారం రూ.20వేల విలువ గల వెండి కడియాన్ని బహూకరించారు. ఈసందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేయించి అన్నదానం నిర్వహించారు.

దిగుబడి సరే.. ధరేది!

- ఎకరాకు 40నుంచి 50బస్తాల దిగుబడి
- రూ.1650లకు పడిపోయిన బస్తా ధాన్యం ధర
- ఆందోళనలో రైతాంగం


మునగాలలో వరి ధాన్యాన్ని లోడు చేస్తున్న హమాలీలు

మునగాల: ప్రస్తుత యాసంగి సీజన్‌లో ఆయకట్టు ప్రాంతంలో వరి ధాన్యం దిగుబడి ఆశాజనంగానే ఉన్నప్పటికీ ధాన్యం ధర మాత్రం నిరాశజనకంగా ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత వానాకాలం సీజన్‌లో పలు రకాల తెగుళ్ల ఆశించి దిగుబడి గణనీయంగా తగ్గి తీవ్ర నష్టాల పాలైన రైతాంగానికి ప్రస్తుత సీజన్‌లో కొంతమేర ఊరట కలిగిందని చెప్పొచ్చు. సీజన్ ప్రారంభంలో ధాన్యం ధర బస్తా (75కేజీలు)ఒక్కింటికి రూ.1800లు ఉండగా ప్రస్తుతం బస్తా ధర రూ.1650లకు పడిపోయింది. దీంతో ఒక్కో బస్తాకు రూ.150ల నష్టాన్ని రైతు భరించాల్సి వస్తోంది. ప్రస్తుత సీజన్‌లో ఎకరాకు 40నుంచి 50బస్తాల వరకు దిగుబడి వస్తుందని, పెట్టుబడి ఖర్చులు పోగా ఎకరాకు రూ.5వేల నుంచి రూ.6వేల వరకు మిగిలే అవకాశముందని రైతులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం మునగాల మండల పరిధిలో రోజుకు 30కి పైగా లారీల ధాన్యం ఎగుమతి అవుతోంది. సుమారు మూడు వందల మంది హమాలీ కార్మికులు ధాన్యం ఎగుమతి చేస్తున్నారు. ప్రస్తుతం ధర రూ.1900లు ఉంటే తమ పరిస్థితి బాగుండేదని పలువురు రైతులు చెబుతున్నారు.

ధర తగ్గడంతో నష్టం వచ్చింది



నాకున్న రెండెకరాల భూమిలో వరి సాగు చేశాను. 80బస్తాల దిగుబడి వచ్చింది. 75కేజీల బస్తా రూ.1730లకు అమ్మాను. సీజన్‌లో రూ.1800ఉన్న ధర ప్రస్తుతం తగ్గడంతో రూ.10వేల నష్టం వచ్చింది. బస్తా రూ.1900లు ఉంటే పెట్టుబడి పోను కొంత మిగిలేది.

– నారెడ్ల శ్రీనివాసరెడ్డి, రైతు, మునగాల

వ్యాపారులు దోచుకుంటున్నారు



ప్రస్తుతం సీజన్‌లో వరి ధాన్యం దిగుబడి బాగానే ఉంది. కానీ రైతులను వ్యాపారులు దోచుకుంటున్నారు. తూకంలో మోసం చేస్తున్నారు. బస్తా ఒక్కింటికి రెండున్నర కేజీల ఎక్కువ తీసుకుంటున్నారు. వ్యాపారులు సిండికేట్‌గా మారి ధరలను తగ్గిస్తున్నారు.

– కుందూరు నర్సయ్య, రైతు, మునగాల

పూసపాటి వేదాద్రికి ఉత్తమ కవితా పురస్కారం


వేదాద్రికి కవితా పురస్కారం అందజేస్తున్న నిర్వాహకులు

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : చింతలపాలెం మండలంలోని వజినేపల్లికి చెందిన ప్రముఖ కవి, సాహితీ విశ్లేషకుడు పూసపాటి వేదాద్రికి ఉత్తమ కవితా పురస్కారం లభించింది. ఆదివారం నల్లగొండ జిల్లా చెరువుగట్టులో శ్రీ రామ నవమి వేడుకల్లో శ్రీ సోమేశ్వర శివజ్ఞాన పీఠం ట్రస్ట్ ఆధ్వర్యంలో సీలేరు సాహితీ కళా పీఠం వారు నిర్వహించిన జాతీయ కవి సమ్మేళనంలో ఆయనకు ఉత్తమ కవితా పురస్కారం అందజేసి శాలువ, మెమొంటోతో సత్కరించారు. ఈసందర్భంగా సినీగేయ రచయిత బండారు దానయ్య, డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య, ప్రముఖ గజల్ కవి విమర్శకులు ఎన్‌వీ రఘువీర్ ప్రతాప్ ఆయనను అభినందించారు.